
మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition



2026లోనూ అదే అభియోగాలు!

2026 జనవరి 31న ఈడీ మరో ప్రకటన విడుదల చేసింది. సీమెన్స్ కేసులో అనుబంధ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు దాఖలు చేసినట్లు, విశాఖపట్నం ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు జనవరి 28న దానిని పరిగణనలోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వ నిధులను డొల్ల కంపెనీల ద్వారా ఇతర అవసరాలకు మళ్లించారన్న అభియోగాన్ని మరోసారి ప్రస్తావించింది. గతంలో నలుగురిని అరెస్టు చేసిన సంగతి, రూ.54.74 కోట్ల ఆస్తులను జప్తు చేసిన వివరాలను పునరుద్ఘాటించింది. అంటే నిధుల మళ్లింపుపై ఈడీ దర్యాప్తు, ప్రాసిక్యూషన్ చర్యలు కొనసాగినట్లు అధికారిక ప్రకటనలే చెబుతున్నాయి. మరి ప్రభుత్వ నిర్ణయాల స్థాయి నుంచి ప్రైవేటు సంస్థల వరకు మొత్తం వ్యవహారాన్ని ఏ మేరకు పరిశీలించారన్నది కూడా చెప్పాలి కదా?

Main Edition
11 Oct 2026 Page No. 2